
# బడ్జెట్ చక్రము మరియు జెండర్ బడ్జెటింగ్

Ms.Hilda Grace Coelho,
Centre for Rrural Studies Development,
Email:crsdorgatp@gmail.com


1.బడ్జెట్‌ను సిద్ధం చేయడం / సూత్రీకరించుట
2.బడ్జెట్‌కు చట్టబద్ధత కలుగజేయుటం
3.బడ్జెట్‌ను ఆచరణలో పెట్టటం
4.బడ్జెట్ అమలు అయిన తర్వాత సమీక్షించడం

# 1. జెండర్ బడ్జెటింగ్ మరియు ప్రభుత్వ బడ్జెట్

1.1 బడ్జెట్‌ను తయారు చేయటం అన్నది అనేక దశలతో కూడుకున్న విధానం. ఈ విధానంలోని ప్రతి దశ కూడా జెండర్ - అప్రమత్తతను కలిగి వుంటుంది. బడ్జెట్‌ను సిద్ధం చేయటం, బడ్జెట్ సమర్పణకు సిద్ధమైన, బడ్జెట్ ఆచరణలో పెట్టబడినప్పుడు, ఆచరణలో పెట్టబడుతున్నప్పుడు సమీక్షించబడినపుడు, ఆచరణలో సమర్పణకు పెట్టబడతున్నపుడు సమీక్షించబడినపుడు

## 2. బడ్జెట్ తయారీ మరియు జెండర్ బడ్జెటింగ్ యొక్క దశలు

2.1. ఆర్థిక మంత్రిత్వశాఖచే విడుదల చేయబడిన బడ్జెట్ ప్రకటన (సర్క్యులర్)ను అనుసరించి మంత్రిత్వశాఖలు మరియు విభాగాలు నడుస్తున్న పథకాలన్నింటిని సమీక్షించవలసి వుంటుంది మరియు ఈ దిగువ అంశాలను ఖచ్చితంగా నిర్ణయించాలి.

- సంబంధించిన విషయాలు
- కార్యకలాపాలు మరియు స్కీము (పథకాలు)ల యొక్క ప్రాముఖ్యతాక్రమాన్ని
- వ్యయం యొక్క అంచనాలకు సంబంధించిన సమాచారం.

2.22 అదనంగా, అన్ని మంత్రిత్వ శాఖలు/ విభాగాలు, జెండర్ బడ్జెట్ వివరణతో కూడిన ఒక పత్రాన్ని లేదా స్టేట్‌మెంట్ 20 ని రూపొందించవలసి వుంది. ఈ దిగువ ప్రాముఖ్యతలు గల కార్యక్రమాలు / స్కీములకు సంబంధించిన సమాచారాన్ని జెండర్ బడ్జెట్ స్టేట్‌మెంట్ అందజేస్తుంది.

(ఎ) మహిళా – ప్రాముఖ్యత గలవి (మంజూరులో 100% మహిళల కోసం కేటాయించబడినది) మరియు

(బి) మహిళలకు ప్రత్యేకించబడినవి కనీసం 30% మహిళలకు ప్రత్యేకించబడినవి).

2.23 ఈ సమాచారాన్ని, స్పష్టమైన ఫార్మెట్‌లో బడ్జెట్ విభాగానికి (వివరాల కోసం 2వ అధ్యాయం చూడండి). బడ్జెట్ వ్యయాలకు సంబంధించిన స్టేట్‌మెంట్‌తో కలిపి పంపించడటం జరిగింది, స్థిర పరచటం కోసం.

2.24 (అవుట్‌కమ్ బడ్జెట్), స్త్రీలు మరియు బాలికలే కాకుండా పురుషులు మరియు బాలురు యొక్క అవసరాలు ఎంత వరకు తీర్చబడ్డాయో వివరించటం కోసం అనేక అవకాశాలను నివేదిస్తుంది, అవుట్‌కమ్ బడ్జెట్‌ను రూపొందించటంతో ఆర్థిక మంత్రిత్వశాఖ యొక్క మార్గ దర్శకాలను అనుసరించి, మహిళలు మరియు వారికి కలిగిన ఫలితాలను ప్రత్యేకంగా సూచించవలసి వుంది.

## 3. జెండర్ దృక్కోణం నుండి బడ్జెట్‌ను రూపొందించే విధంగా చేయటం

3.1 బడ్జెట్‌ను సిద్ధం చేసే దశలో, జెండర్ బడ్జెటింగ్ సెల్‌లు కీలకమైన పాత్రను కలిగి వుంటాయి, వివిధ కార్యక్రమాలు మరియు స్కీములలో వేని ద్వారా స్త్రీలకు ఎక్కువ ప్రయోజనం కలుగ గలదో, మరియు స్త్రీలకు, ముఖ్యంగా అవసరం కలవారి కోసం ఏ కార్యక్రమాలు మరియు స్కీములకు ప్రాధాన్యతను ఇవ్వాలో గుర్తించటంలో.

3.2 కేంద్రంలోను మరియు రాష్ట్రాలలోను జెండర్ బడ్జెటింగ్ సెల్‌లను, స్త్రీలకు ప్రయోజన కరంగా వుండే కార్యక్రమాలు మరియు స్కీములకు ప్రాముఖ్యతను ఇచ్చే విధంగా చేయటానికి తోడ్పడటం, జెండర్ బడ్జెటింగ్ యొక్క అయిదు అంచల ఫ్రేమ్ వర్క్‌ను ఉపయోగించుటం మరియు ప్రణాళికలు ఏర్పరచటం మరియు బడ్జెట్‌ను తయారు చేయటంలో పాల్గొనటం స్పేటియల్ మ్యాపింగ్ (Spetial Mapping) మరియు జెండర్ స్పందనచో కూడిన బడ్జెట్ మంజూరులు కోసం జాబితాల తనిఖీలు నిర్వహించటంలకు సంబంధించి యం.డబ్ల్యు.సి.డి. సహాయ పడుతుంది.

3.3 జెండర్ బడ్జెటింగ్‌ను, లింగభేదం వల్ల వివక్షకు గురైన లక్ష్యాలను మరియు సూచికలను మంత్రిత్వశాఖలు మరియు విభాగాలకు సంబంధించిన ఫలితాల ఫ్రేమ్‌వర్క్ పత్రాలతో తప్పని సరిగా చేర్చేలా మంత్రిత్వశాఖలతో కూడిన సచివాలయం ఉత్తర్వులు జారీ చేయగలదు.

3.4 ఆర్థిక మంత్రి, బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దేముందు మహిళ ప్రతినిధులను కలవటం ద్వారా మహిళలను సంబంధించిన వానికి ప్రాముఖ్యన్నిచ్చి బడ్జెట్‌తో చేర్చే విధంగా చేస్తాయటం.

3.5 విద్యావేత్తలు మరియు పౌర సమాజం ఈ విధంగా చేయగలదు.

- ప్రస్తుతం వున్న జెండర్ వ్యత్యాసాలను పూరించటానికి వివిధ మంత్రిత్వశాఖలకు సాక్ష్య ఆధారాలతో కూడిన ఇన్‌పుట్ (సమాచారం)ను అందజేయటం.
- వివిధ గ్రూపులపైన, ఆదాయపు నూతన విధానాల యొక్క ప్రభావం ఆశించిన విధంగా వుందా అన్న అంచనా వేయటం.
- ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్ అంచనాల (బిఇ)ను పునర్ వ్యవస్థీకరించబడిన అంచనాలు (అర్.ఇ)తోను మరియు గత సంత్సరవపు ఖచ్చితమైన వ్యయం (ఎ.ఇ.) తోను పోల్చి చూడటం.
- ప్రస్తుత సంవత్సరం యొక్క బడ్జెట్‌లను వినియోగించుకోవటం కోసం తగిన చర్యలను సూచించటం.

## 4. బడ్జెట్‌ను చట్టబద్ధం చేయు దశ

4.1 బడ్జెట్‌ను చట్టబద్ధం చేయటం అన్నది, బడ్జెట్ చక్రంలో రెండవ దశ, శాసనసభలో బడ్జెట్‌కు సంబంధించి చర్చించబడినపుడు మరియు అది చట్టం చేయబడినపుడు ఈ దశ చోటు చేసుకుంటుంది. ఈ దశే బడ్జెట్‌ను అధికారిక శాసనసభ చర్చలకు అందజేస్తుంది, ఇంకా ప్రజలకు తెలియపరచటం, బహిరంగ చర్చలు మొదలైన వాటికి తావిస్తుంది. ఈ దశ, సాధారణ ప్రజలకు ప్రభుత్వేతర బడ్జెట్ బృందాలకు, శాసనసభ్యులకు, ప్రత్యేక కమిటీలకు మరియు ప్రసార సాధనాలకు, చర్చించటానికి, విశ్లేషించటానికి మరియు బడ్జెట్‌కు అర్ధవంతమైన ఇన్‌పుట్‌లను అందజేయటానికి విస్తృతమైన అవకాశాన్ని ఇస్తుంది.

4.2 ఈ సమయంలో, కార్యక్రమాలు మరియు స్కీములు, జెండర్ సమానత్వాన్ని ప్రోత్సహించేవిగా వున్నాయా, లేదా అన్న విషయాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు సమీక్షించగలుగుతాయి. పార్లమెంటు సభ్యులు, తమ నియోజక వర్గాలతో మహిళలు మరియు బాలికలకు గల ప్రతి కూల సమస్యల గురించి లేవనెత్తవచ్చు మరియు వానిని బడ్జెట్ సంబందమైన అవకాశాల ద్వారా పరిష్కరించే చర్యల కోసం డిమాండ్ చేయవచ్చు. పరిశోధకులు, విద్యావేత్తలు మరియు మహిళా సంఘాలు రంగాలవారీగా గాని, లేదా మంత్రిత్వశాఖ / విభాగం వారేగా గల కేటాయింపులు మరియు వ్యయంలను, ప్రభుత్వపు ప్రాముఖ్యతలు, పన్నులు, సుంకాలు మరియు ఆదాయానికి సంబంధించిన ఇతర వనరులకు విశ్లేషించటం ద్వారా వాని ప్రభావం స్త్రీలు మరియు పురుషులపై ఏవిధంగా వుంటుందో, మినహాయింపులతో మార్పుల ప్రభావం ఏ విధంగా వుంటుందో వెల్లడి చేయవచ్చు.

## 5. బడ్జెట్‌ను అమలు చేసే దశ

5.1. బడ్జెట్ చట్టబద్ధత పొందగానే, బడ్జెట్‌ను అమలు పరిచే దశ ప్రారంభం అవుతుంది. బడ్జెట్ చక్రానికి సంబంధించి ఈ దశ చాలా కీలకమైనది, ఎందుకంటే బడ్జెట్‌లు అమలులోనికి వచ్చిన తర్వాత, అవి ఆమోదింపబడిన స్వరూపంలో ఖచ్చితంగా అమలు చేయబడవు గనుక.

5.2 ఈ దశలో మంత్రిత్వశాఖలు మరియు విభాగాలు, కార్యక్రమాలు మరియు స్కీములను కేటాయింపబడిన నిధులు ఏ విధంగా ఖర్చు చేయబడుతున్నాయి మరియు అవి నిస్సహాయులైన స్త్రీలు మరియు బాలికలకు చేరుతున్నాయా అన్న విషయం కనుక్కోవటం కోసం స్వతంత్రమైన అంచనాలను వేసే అధ్యయనాలకు మద్ధతు నివ్వటం జరుగుతుంది. కార్యక్రమాలు మరియు స్కీములు నిస్సహాయులుగా వున్న స్త్రీలకు మరియు బాలికలకు చేరుతున్నాయో లేదో విశ్లేషణ జరిపి చూడటం కోసం స్పేటియల్ మ్యాపింగ్‌ను అనుసరించవచ్చు. ప్రభుత్వ వ్యయం యొక్క జెండర్ స్పందనతో కూడిన సమీక్షను ఉపయోగించ కూడా బడ్జెట్ కేటాయింపులు సరిపడినంతగా వున్నాయో లేదో కనుక్కోవచ్చు.

5.3 ప్రతి ఒక్క కార్యక్రమం మరియు స్కీము కోసం కేటాయించబడిన విధులు ఏ విధంగా ఖర్చు పెట్టబడుతూ వున్నాయో, పరిశోధకులు, విద్యావేత్తలు మరియు మహిళా సంఘాలు విశ్లేషించి చూసి ప్రభుత్వ దృష్టిని దానివైపు మళ్ళించవచ్చు.

## 6. బడ్జెట్ అమలు చేయబడిన తర్వాత దశ

6.1 అంచనా మరియు ఆడిటింగ్‌తో బడ్జెట్‌లోని ఆఖరు దశ ఏర్పడుతుంది. ఈ దశ, ప్రభుత్వ వనరులు సమర్థవంతంగా వినియోగించుకో బడుతున్నాయా అన్న విషయంపై దృష్టిని పెడుతుంది. సాధారణంగా ఈ అంచనాలు, ఆశించిన ఫలితాలకు తగిన విధంగా ఇన్‌పుట్‌లను ఎప్పటికపుడు గుర్తించే విధంగా వుంటాయి. ఈ దశతోనే జెండర్ బడ్జెటింగ్ సెల్‌లు అవుట్‌కమ్ బడ్జెట్ (బడ్జెట్ ఫలితం) ఆర్.ఎఫ్.డి. మరియు ఇతర విధాన పత్రాలను సమీక్షించగలుగుతాయి, తమ కార్యక్రమాలు స్త్రీలకు మరియు బాలికలకు ముఖ్యంగా నిస్సహాయులుగా వున్న వారికి చేరుతున్నాయా లేదా అన్న విషయం తెలుసుకోవటం కోసం, ఆశించిన ఫలితాలు మరియు వాస్తవ పలితాలను పోల్చిచూడటం చేయవచ్చు.

6.2 ఈ దశలో పౌర సమాజంకు కావలిసినంత సమయం వుంటుంది, తన యొక్క స్వేచ్ఛాయుతమైన సర్వేలను, అధ్యయనాలను ఆడిట్‌లను నిర్వహించవచ్చు బడ్జెట్ యొక్క ఉద్దేశ్యాలు సాధించ బడుతున్నాయో లేదో, వాస్తవంగా లబ్దిదారులు ఆ ప్రయోజనాలను పొందుతున్నారో లేదో, చట్టసభ మరియు అమలు పరచేయంత్రాంగం సరైన సమయంలో మరియు సామాన్య వ్యక్తి అవసరాలకు తగిన విధంగా స్పందించాయా, లేదో మొదలైన అంచానలను వేయటానికి.

## 7. సాధించిన విషయాలు మరియు సవాళ్ళు.

7.1 జెండర్‌ను మరియు జెండర్ బడ్జెట్‌లను తన బడ్జెట్ సెల్ సర్క్యులర్, జెండర్‌ను మరియు జెండర్ ఆడిట్, ఇ.ఎఫ్.సి. మార్గదర్శకాలు మరియు కొన్ని ఇతర విధానపు పత్రాలలో చేర్చి, ప్రధాన స్రవంతికి కల పటంలో భారతదేశం ప్రకాశవంతమైన అడుగు జాడలను వదిలింది ఇతరులు అనుసరించటం కోసం. ప్రభుత్వం, కార్యాచరణ బృందాలను, స్త్రీవాదంతో కూడివున్న ఆర్థిక వేత్తల యొక్క కార్యాచరణ బృందం, తాత్కాలిక సైనిక దళాలను, ఉన్నతస్థాయి కమిటీలు మరియు కొన్ని ఇతర యంత్రాంగాలు ఏర్పాటు చేసింది జెండర్ సమస్యలను మరియు జెండర్ బడ్జెటింగ్‌ను ప్రధాన స్రవంతికి చేర్చటం కోసం.

7.2 ఏమైనప్పటికీ కొన్ని కొన్ని సవాళ్లను పరిష్కరించవలసి వుంది. వానిలో జెండర్ సమస్యలను మరియు జెండర్‌ను ప్రధాన స్రవంతికి చేర్చటం అమలుపరచటంలో పనిచేసే సిబ్బంది తగిన అవసరమైనంత సామర్థ్యం లేకపోవటం కూడా సవాళ్ళుగానే వున్నాయి. జెండర్‌ను ప్రధాన స్రవంతిలో చేర్చే చర్యలకు, చాలా మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు చేత తక్కువ ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. స్టేట్‌మెంట్ 20 లోని నివేదిక తీవ్రమైన లోపాలతో కూడివుంది.

7.3 అనేక మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలోనను జెండర్ బడ్జెటింగ్ సెల్‌లను చైతన్య పరచవలసి వుంది. విభాగాలలోనే సమన్వయం లోపించింది. మహిళా బృందాలు పాల్గొనటాన్ని, నెట్‌వర్క్‌లను మరియు బడ్జెట్ మరియు జెండర్ బడ్జెటింగ్‌ల పట్ల అక్కరగల ఇతర భాగస్వాములను బలోపేతం చేయటానికి యంత్రాంగాల యొక్క అవశ్యకత వుంది. ఎన్.సి.డి. ఆర్థిక మరియు ప్రణాళిక / ఎన్.ఐ.టి.ఐ. ఆయోగ్ (భారతదేశాన్ని మార్చటం కోసం జాతీయ సంస్థ)ల ప్రాతినిధ్యంతో ఒక జెండర్ టాస్క్ ఫోర్స్ యొక్క ఏర్పాటు వలన జెండర్ బడ్జెటింగ్ సెల్‌ల పనితీరు శక్తివంతం చేయబడవచ్చు, అంతే కాకుండా విభాగాల మధ్య సమన్వయాన్ని కూడా చేకూర్చవచ్చు.

# Thank you